జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త. కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దినపత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761



epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 24-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 464 పేజీలు: 4 వెల : రూ.7


## ఎన్ఎస్ఎస్ నిర్వహణలో..

# కాలేజీనెస్..!



- -సేవా కార్యక్రమాలపై యాజమాన్యాల అశ్రద్ధ
- -గ్రామీణ ప్రాంతాలపై నిర్లక్ష్యం
- -పట్టణ ప్రాంతాల్లో తూతూమంత్రంగా నిర్వహిస్తూ మమ అనిపిస్తున్న వైనం
- -రికార్డుల్లో మాత్రం నమోదు
- -యూనివర్సిటీ సిబ్బందితో మిలాఖాత్
- -పక్కదారి పడుతున్న నిధులు

(పలాస)

ప్రభుత్వ, పలు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం ఎన్ఎస్ఎస్ క్యాంపుల నిర్వహణ కోసం నిధులు మంజూరు చేస్తుంటే వాటి వినియోగంలో ఎన్నో అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలాస -కాశీబుగ్గ మున్సిపాలిటలో పలు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయి. ఈ కళాశాలల్లో విద్యార్థులకు విద్యా బోధనతో పాటు ప్రతి ఏడాది ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు నిర్వహించాలి. అయితే కొన్ని కళాశాలలు మాత్రమే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తుంటే, మరికొన్ని కళా శాలలు నామ మాత్రంగా చేస్తూ నిధులను పక్కదోవ పట్టిస్తున్నాయి. జంట పట్టణాల్లో ఒక్కో కళాశాలకు రెండు వరకు ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఉన్నాయి. ప్రభుత్వ కళాశాలకు మాత్రం మూడు యూనిట్లు ఉన్నాయి. ఆయా కళాశాలల్లో ఒకటీ..అర కళాశాలలు మాత్రమే కచ్చితంగా చేస్తుంటే కొన్ని కళాశాలలు నిధులు నొక్కేయాలనే చూస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు పలు అంశాల్లో అవగాహన కలిగించేందుకు కేంద్ర యువజన శాఖ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహించి వారిలో సేవా భావము పెంచేందుకు కృషి చేయాలి. ఆయా కళాశాలలు పది రోజులు పాటు గ్రామీణ ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు చేపట్టాలి. గ్రామస్థులకు వివిధ అంశాల్లో అవగాహన కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఎంతో సదుద్దేశంతో చేపట్టే ఈ కార్యక్రమాన్ని ప్రస్తుతము కొన్ని కళాశాలలు పక్క దారి పట్టిస్తూ.. కాసులు కొట్టేస్తున్నాయి. ఈ కార్యక్రమం గ్రామాల్లో నిర్వహించకుండా పట్టణ ప్రాంతాల్లో నిర్వహించి వచ్చిన నిధులను నొక్కేస్తున్నారు. ఈ విషయం యూనివర్సిటీ అధికారులకు తెలిసినా వారికీ కావాల్సింది అందిస్తే వారు ఈ విషయంలో కళా శాలలను అడిగిన పాపాన పోవడము లేదు. యూనివర్సిటీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఈ కళాశాలల ప్రిన్సిపాళ్లకు, పీవోలకు వరంగా మారుతోంది. కాశీబుగ్గలో గతములో ఎయిడెడ్‌గా పనిచేసి ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలగా మారిన ఆ కళాశాలలో మూడు యూనిట్లు ఉన్నాయి. ఆ కళాశాలలో ఎప్పుడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం లు చేస్తారో ఎవరికీ తెలియదు. ఇదంతా గతంలో ఆ కళాశాలలో పనిచేసిన అధ్యాపకుడు కనుసన్నల్లోనే జరుగుతుంది. ఆయనే చెప్పిందే వేదం.

### పక్కదారి పట్టిన నిధులు

ఎన్ఎస్ఎస్ నిధులు కాలేజీ హెడ్ చేతిలోనే ఉండడంతో పీవోలు కేవలం నామ మాత్రంగానే ఉండిపోతున్నారు. మొత్తం నిధులు స్వాహా అవుతున్నా అడిగే నాథుడు లేక పోవడం, యూనివర్సిటీ అధికారులకు మేనేజ్ చేయడంతో ఇష్టారాజ్యంగా మారు తోంది. ఈ కళాశాలల్లో పీవోలు నామమాత్రముగా ఉండడంతో ఏమి చేయలేకపోతున్నారు. గతంలో ఏయిడెడ్ అధ్యాపకుని పనిచేసి, ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్నప్పటికీ ఆయన కనుసన్నలలోనే ఈ కళాశాల నిధులతో పాటు ఎన్ఎస్ఎస్ నిధులు పక్కదారి పడుతున్నాయని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ కళాశాల నిధులు ఏమవుతున్నాయో దేవుడికే తెలియాలి. కేంద్ర మంత్రిత్వ శాఖ యువజన అభివృద్ధికి నిధులు కేటాయించి యూనివర్సిటీకి అందజేస్తే కళాశాలలు, యాజమాన్యం నిధులను అడ్డగోలుగా వాడుకుంటున్నారు. విద్యార్థుల వద్ద ఫీజులను ఖచ్చితంగా వసూలు చేసే కళాశాల యాజమాన్యం ఇలా ఎన్ఎస్ఎస్ నిధులను తక్కువగా ఖర్చు చేసి వచ్చిన వాటిని నొక్కెయడము ఎంతవరకు సమంజసమని పలువురు విద్యార్థుల తల్లితండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయములో యూనివర్సిటీ అధికారులు దృష్టి సారించి సరైన చర్యలు చేపట్టి ఎన్ఎస్ ఎస్ నిధులు పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# వైభవంగా కొత్తమ్మతల్లి జాతర

### -అమ్మవారికి పట్టు వస్త్రాలు

### సమర్పించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 23(వార్త):** భక్తుల పాలిట కల్పవల్లిగా పేరొందిన కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి శతాబ్ది జాతర ఉత్సవాలు మంగళవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను కేంద్రపౌరవిమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయాశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం దేవాదయ శాఖ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కోరాడ చిన్నగోవింద స్వాగతం పలకగా, వేద పురోహితులు సుసరాపు గణపతిశర్మ, లక్ష్మీకాంతం శర్మ పూర్ణకుంభంతో వేదమంత్రోచ్చారణ మధ్య ఆలయంలోకి తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కొత్తమ్మతల్లి కృపా, కటాక్షాలతో తమ కుటుంబం రాజకీయంగా ఇంత స్థాయికి ఎదిగామని, కొత్తమ్మతల్లి అండ ఉంటే ఎంతటి పనైనా చేయించుకోని ముందుకు సాగగలమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ మహ్మద్ ఖాన్, ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, కింజరాపు హరివరప్రసాద్, హరిప్రభాకర్, టీడీపీ నాయకులు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, దేశం నేతలు బోయిన గోవిందరాజులు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## అమ్మవారి జంగిడికి ప్రత్యేక పూజలు



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 23(వార్త):** కొత్తమ్మతల్లి ఉత్సవాలు మంగళవారం ఉదయం ప్రారంభించిన సందర్బంగా అమ్మతల్లి గుడిలో ఉన్న అమ్మవారి జంగిడిని అసాదీల కుటుంబీకుల పెద్ద తలపై పెట్టుకుని అమ్మతల్లికి నిలయమైన రెడ్డిక వీధికి చెందిన కమ్మకట్టు చిన్నఅప్పలనాయుడు ఇంటి వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. మేళా, తాళాలతో పెద్ద ఎత్తున పేరంటాలు జంగిడి వెనుక పెద్దఎత్తున తరలి వెళ్లారు. సర్పంచ్ కాళ్ల సంజీవరావు, కల్లి విశ్వనాథరెడ్డి తదితర పెద్దలు ఈ ఊరేగింపులో తరలి వెళ్లారు. ఈ జంగిడి గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు రెడ్డిక వీధి నుంచి పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య మహిళలు పసుపు కలశాలతో ఊరేగింపుగా వచ్చి మళ్లీ కొత్తమ్మతల్లి ఆలయంలో ఉంచారు. పూజలు నిర్వహించి అమ్మవారి దండకం చదివి కొత్త చీరను మొక్కుగా చెల్లించారు.

# పీహెచ్‌సీ వైద్యుల సమ్మె నోటీసు

### -కలెక్టర్,

### డీఎంహెచ్‌వోకు అందజేత

**సరుబుజ్జిలి, సెప్టెంబరు23(వార్త):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సమ్మెకు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ తరఫున మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి సమ్మె నోటీసు అందజేశారు, తమ డిమాండ్లపై వినతిపత్రం అందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘ కాలంగా తమ డిమాండ్లు ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇంత వరకు పరిష్కారం కాలేదన్నారు. దీంతో తాము నిరసనకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. తమ నిరసన ప్రభుత్వ నిర్లక్ష్యంపై మాత్రమే అని ప్రజలందరూ గమనించాలని కోరారు. కరోనా వంటి అత్యవ సర పరిస్థితుల్లో కూడా తాము ప్రజాసేవలో వెనకడుగు వేయ లేదని స్పష్టం చేశారు. కానీ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మరుగునపరుస్తూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోనే గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మెకు దిగు తున్నా మన్నారు. తక్షణమే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించకపోతే గురువా రం కార్యాచరణ ప్రకటించి నిరవధిక సమ్మెకు దిగుతామని తెలిపారు. వైద్య సేవల్లో అంతరాయా నికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు.

### పీహెచ్‌సీ వైద్యుల ప్రధాన డిమాండ్లు ఇవే

-ఇన్ సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించాలి

-టైమ్-బౌండ్ ప్రమోషన్లు అమలు చేయాలి

-గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50శాతం ట్రైబల్ అలవెన్స్ మంజూరు చేయాలి

-నోషనల్ ఇన్‌క్రిమెంట్స్ మంజూరు చేయాలి

-చంద్రన్న సంచార చికిత్స ప్రోగ్రామ్ కింద వైద్యులకు రూ.5000 అలవెన్స్ అందజేయాలి

6. నేటివిటీ అండ్ అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యలు పరిష్కరించాలి.

### తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలివే..

- పీహెచ్‌సీ వైద్యులకు కచ్చితమైన పని గంటలు, స్థిరమైన వారాంతపు సెలవు ఇవ్వాలి.

- వైద్యులకు జాబ్ చార్ట్ ఇవ్వాలి

- విషపూరితమైన(టాక్సిక్) పని వాతావరణాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి.

-అనధికారిక వ్యక్తులు (వైద్య శాఖకు సంబంధం లేనివారు) పీహెచ్‌సీ లను విచ్చలవిడిగా తనిఖీలు చేయ కుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి.

- తగినంత స్టాఫ్‌నర్సులు లేక పోయినా పీహెచ్‌సీల్లో సేవలందిస్తున్న కఠిన పరిస్థితులను ప్రభుత్వం గమనించాలి.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 26న వర్తమానం నుండి గతంలోకి పుస్తకావిష్కరణ



**మందస, సెప్టెంబరు 23(వార్త):** వర్తమానం నుండి గతంలోకి అనే పుస్తకాన్ని ఈ నెల 26న ఆవిష్కరిస్తున్నట్టు రచయిత మామిడి కోదండరావు తెలిపారు. వైజ్ఞానికంగా సమాజం అభివృద్ధి చెందాలనే అకాంక్షతోనే ఈ పుస్తకాన్ని రచించినట్టు ఆయన చెప్పారు. ముంబైలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్ వేదికగా జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సభ అధ్యక్షులుగా కుల నిర్మూలన సంఘం తెలంగాణా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు భూరం అభినవ్ వ్యవహరిస్తారని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు భీంరావ్ అంబే ద్కర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తారన్నారు. తొలి కాపీని ఉపాధ్యాయురాలు గాండ్ల సుజాత స్వీకరిస్తారని, డాక్టర్ భైరి నరేష్ పుస్తకాన్ని పరిచయం చేస్తారన్నారు.

# నిధులు విడుదల చేయండి

### -పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజను కోరిన ఎమ్మెల్యే శిరీష

### -తాడేపల్లి కలిసి వినతిపత్రం అందజేత





**పలాస, సెప్టెంబరు 23(వార్త):** తన నియోజకవర్గంలో ఎనర్జీస్ బిల్లు పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరగా పరిష్కరించాలని, వజ్రపుకొత్తూరు ఎంపీడీవో కార్యాలయ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిందని త్వరితగతిన నిధులు మంజూరు చేసి, మోక్షం కలిగించాలని ఎమ్మెల్యే గౌతు శిరీష పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజను కోరారు. మంగళవారం ఆమె..ఆయనను తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏపీ ఎన్నార్టీ (ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెన్షియల్ తెలుగు సొసైటీ) చైర్మన్ వేమూరి రవిని కలిశారు. పలాసలో సీమాన్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, ప్రభుత్వం ద్వారా ఆర్మీ, డిఫెన్స్ కు ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు ఏపీ ఎన్నార్టీ ( ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెన్షియల్ తెలుగు సొసైటీ) ద్వారా ప్రవాస భారతీయులకు ఎమ్మెల్యేగౌతు శిరీష విజ్ఞప్తి చేశారు.

# జ్ఞానభారతిలో వస్తు ప్రదర్శన



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 23(వార్త):** స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలలో భాగంగా వ్యర్థాల నుండి వస్తువుల తయారీ ప్రదర్శన కార్యక్రమం జ్ఞాన భారతీ పాఠశాలలో జరిగింది. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక మున్సిపాలిటీ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో వేస్ట్ టు ఆర్ట్ (వ్యర్థాల నుంచి నూతన వస్తువుల తయారీ) ప్రదర్శన పాఠశాలలో నిర్వహించారు. పాఠశాలకు చెందిన 8, 9, 10వ తరగతి విద్యార్థులు వివిధ వ్యర్థ పదార్థాలతో నూతన వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ ఈ ప్రదర్శనను తిలకించారు. విద్యార్థుల అద్భుత ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు వ్యర్థాలు నుంచి నూతన వస్తువులను తయారు చేసేందుకు ఎటువంటి ప్రక్రియను ఉపయోగించారో పాఠశాల సెక్రటరీ సీఈఓ జోహార్ ఖాన్ వివరించారు. మున్సిపాలిటీలోని అన్ని పాఠశాలల ప్రదర్శనలను పరిశీలించిన తర్వాత బహుమతులను ప్రకటిస్తామని కమిషనర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఐబి పండ, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్‌ఖాన్ పాల్గొన్నారు.

# మందసలో నిరభ్యంతరంగా ఎనీ వేర్ రిజిస్ట్రేషన్లు



**మందస, సెప్టెంబరు 23(వార్త):** ఇది ప్రభుత్వ కార్యాలయం.. పబ్లిక్ పనులు చేయడానికే విధులు నిర్వహిస్తున్నాం.. అపోహలు వద్దు.. దుష్ప్రచారాలను నమ్మవద్దని మందస సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జాయింట్ రిజిస్ట్రార్ రఘురాంపండా అన్నారు. కార్యాలయంలో ప్రధానంగా ఎనీ వేర్ రిజిస్ట్రేషన్లపై అపోహలున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇది కొంతమంది చేస్తున్న చెడు ప్రచారమని, దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ కు అన్ని డాక్యుమెంట్లు, పత్రాలు సక్రమంగా ఉండాలన్నారు. దీంతోనే ఎనీవేర్ రిజిస్ట్రేషన్ సాధ్యపడుతుందన్నారు. జిల్లాకు సంబంధించి ఈ కార్యక్రమానికి సంబంధించి, తనను నేరుగా సంప్రదించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ గైడ్ లైన్స్ ప్రకారం నిరభ్యంతంగా ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ మందస కార్యాలయంలో చేయడం జరుగుతుందన్నారు. ఇతరుల ప్రచారాలను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు.

# అభివృద్ధి చేసే ఎమ్మెల్యేను విమర్శించడం తగదు



**జి.సిగడాం, సెప్టెంబరు 23(వార్త):** ఎచ్చెర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు లేనిపోని ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ తగదని టిడిపి మండల అధ్యక్షులు కుమరాపు రవి కుమార్, సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం రణస్థలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ సం.2019 నుండి 2024 సం.వరకు మాజీ ఎమ్మెల్యే ఎచ్చెర్ల నియోజకవర్గం ప్రజల కోసం గాని అబివృద్ధి కోసం గాని అసెంబ్లీలో మాట్లాడే దాఖలే కనిపించలేదు.ఎమ్మెల్యే నడుకుడిటి ఈశ్వరరావు పనితీరు చూసి పలువురు ఒర్వలేక అయెనపై తప్పుడు ప్రచారాలు చేయడం సారికాదని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో మండల పీఏసీఎస్ చైర్మన్ బెవర జగన్నాథరావు,నక్క మురళీ, కూని బిల్లి కూర్మారావు, బోగాది అప్పలనాయుదు పాల్గొన్నారు.



## భారీ వర్షానికి నేలకొరిగిన దేవతామూర్తుల కటౌట్లు

**కోటబొమ్మాళి, సెప్టెంబరు 23(వార్త):** కొత్తమ్మతల్లి ఉత్సవాలకు విద్యుత్ అలంకరణతో పెద్ద చెరువు దగ్గర ఏర్పాటు చేసిన కటౌట్లు మంగళవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. అ సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీంతో సుమారు మూడు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

## మహిళలకు వైద్య పరీక్షలు



**సరుబుజ్జిలి, సెప్టెంబరు 23(వార్త):** చిన్నకాగితాపల్లిలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సరుబుజ్జిలి వైద్యాధికారి డాక్టర్ సాహితీ ప్రియదర్శిని ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. మహిళలకు ఎన్‌సీడీ స్క్రీనింగ్, కేన్సర్ స్క్రీనింగ్, గర్భిణీ సంరక్షణ, మాతా శిశు రక్షణ కార్డులు, టీకాలు, రక్తహీనత స్క్రీనింగ్, ఆయుష్మాన్ భారత్, పీఎంజేఏవై వందన కార్డులు, వైద్య పరీక్షలు, ఆయుష్ సేవలు, మహిళా, శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పోషణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది డి.మోహనరావు, సూపర్‌వైజర్ మోహనరావు, అశ్విని, రుక్మిణి, అనూష, ఈశ్వరమ్మ, పార్వతి, హెల్త్ అసిస్టెంట్ భాస్కరరావు, కాగితాపల్లి సర్పంచ్ మునకల అన్నపూర్ణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100 రోజుల టైలరింగ్ శిక్షణ పూర్తి




**పలాస, సెప్టెంబరు 23(వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి శ్రీనివాస నగర్‌లోలోని మహిళలకు 100 రోజుల టైలరింగ్ శిక్షణ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. మహిళలు సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ఉచితంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ లో మహిళలు శిక్షణ పొందారు. ఈ శిక్షణకు ఆపరేటర్‌గా బమ్మిడి జ్యోత్స్న, ట్రైనర్‌గా రానాభారతి వ్యవహరించారు.

## చిరు ధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

**జలుమూరు, సెప్టెంబరు 23(వార్త):** చిరు దాన్యాలు ఆరోగ్యానికి మేలని సారవకోట ఐసీడీఎస్ సీడీపీఓ వంశీ ప్రియ సూచించారు. మంగళవారం జలుమూరు మండలం దరివాడ అంగన్వాడీ కేంద్రంలో 8వ జాతీయ పోషణ మాహా వేడుకలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. చిరు దాన్యాలు రాగులు, సజ్జలు, జొన్నలలో ఎన్నో రకాల మేలైన పోషకాలు ఉంటాయని కనుక చిరు దాన్యాలు ఆహారంగా తీసుకోవాలన్నారు. ఆమెతో పాటు సూపర్వైజర్ సీతారత్నం ఉన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## హెలికాప్టర్ రైడ్‌ను ప్రారంభించిన మంత్రులు

**కోటబొమ్మాళి, సెప్టెంబరు 23(వార్త):** కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్‌ను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జెండా ఊపి మంగళవారం ప్రారంభించారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఈ హెలికాప్టర్ రైడ్ ఎంతో అకట్టుకుంటుందని ఆయన తెలిపారు. హెలికాప్టర్‌తో ఆకాశంలో విహరించటం సంతోషంగా ఉందని భక్తులు తెలిపారు. కొత్తపేట నుంచి కోటబొమ్మాళి వరకు ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్‌ను వారు ప్రారంభించారు.





## ఎయిడ్స్‌పై అవగాహన

**పలాస, సెప్టెంబరు 23(వార్త):** పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో వైసీబీ ట్రకెర్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇంటెన్సటీఫైడ్ ఐఈసీ కాంపెయిన్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ ఎం.మాధవరావు ప్రచార మార్గాల ద్వారా నివారణ చర్యల గురించి, ఐఈసీ ద్వారా హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.నరసింహమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మధుర చరిత్రకారుడు, కొండల మధుబాబు, తమ్మినాన పాపారావు, వైసీబీ ట్రక్కర్స్ సిబ్బంది, కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలలో అలరించిన నృత్యాలు



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు23(వార్త):** గ్రామ దేవత స్వేచ్ఛావతి అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులచే కూచిపూడి భరతనాట్యం అలరించాయి. అకాడమీ అధ్యక్షులు చిన్నా గురు స్వామి జయలక్ష్మి దంపతుల నాట్య గురువు బలివాడ శృతి పట్నాయక్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది నాట్య కళాకారులు పాల్గొన్నారు .అమ్మవారి ఎదురుగా ఓం శక్తి పరాశక్తి పాటతో ప్రారంభమై కళావేదిక వద్ద మహాగణపతి మహిషాసుర మర్దిని అఖిలాండేశ్వరి వీణ పుస్తకధారిని మహా కనకదుర్గ అదివో అల్లదివో గోవిందా శ్రీత డమరుక శివతాండవం జీయర్ జీయర్ శంకర తదితర అమ్మవారి పాటలకు కావ్య శైలు పూజ జయ శ్వేత లక్ష్మి రమ్యశ్రీ దీపిక సోనియా పల్లవి లిఖిత మధుశ్రీ స్రవంతి నిహారిక ప్రణవి సంజన హారిక దీక్షిత అక్షర తనుశ్రీ రమ్య సాన్విక కుసుమ హేమలత విద్య యశస్విని మోక్ష ఈ నాట్యంలో పాల్గొని భక్తులను అలరించారు. కళాకారులకు కమిటీ సభ్యులు సత్కరించారు.

## పండగ వాతావరణంలో జీఎస్టీ విమోచనోత్సవం



**పలాస, సెప్టెంబరు 23(వార్త):** పలాస ఎల్ఐసీ బ్రాంచ్ ఆవరణంలో జీఎస్టీ విమోచన దినాన్ని పండగ వాతావరణంలో మంగళవారం జరిపారు. ఈ సందర్భంగా సీనియర్ పాలసీ హెూల్డర్స్, సీనియర్ ఏజెంట్లకు సన్మానం చేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బ్రాంచ్ చీఫ్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్స్, ఏజెంట్ సంఘాల బ్రాంచ్ అధ్యక్షుడు రాజేంద్రనాయుడు, బ్రాంచ్ సెక్రటరీ ఎస్ నాగేశ్వరరావు, సీనియర్, వర్ధమాన ఏజెంట్లు పాల్గొన్నారు.

## పని గంటలు పెంపు అన్యాయం

**మందస, సెప్టెంబరు 23(వార్త):** పని గంటల పెంపు అన్యాయమని సీఐటీయూ నాయకులు అన్నారు. రాధాకృష్ణపురం పరిధిలో గల రైస్ మిల్లు కార్మికులతో కలిసి పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ మంగళవారం వారు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ కె.కేశవరావు మాట్లాడుతూ పని గంటలు పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం సరైనది కాదన్నారు. అనేక పోరాటాలు, త్యాగాలు చేసి కార్మికవర్గం 8 గంటల పని దినం సాధించుకుంటే కార్పొరేట్ల కోసం చట్టాలను మార్చేసి కార్మికులను బానిసలుగా మార్చేయాలని చూస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో రైస్ మిల్లు కార్మికుల సంఘం నాయకులు బి.వెంకటేశం, జి.లచ్చుమయ్య. యన్.లచ్చయ్య, బి.మల్లేసు, హరికృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.



# పీ4 అమలుపై నేడు శిక్షణ : కమిషనర్

**పలాస, సెప్టెంబరు 23(వార్త):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు స్తున్న పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్ ) పథకం సంబంధించి ప్రామాణిక ఆపరేషన్ విధానంపై బుధవారం మున్సిపల్ స్థాయిలో సచివాలయం కార్యదర్శులకు మునిసిపల్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లపై మాస్టర్ ట్రైనర్లు, ట్రైనర్ ఆఫ్ ట్రైనీలతో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశాన్ని కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో మున్సిపల్ స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, ఈ కార్యక్రమం అమలుకు ఎంపిక కాబడిన సచివాలయం కార్యదర్శులకు పీ4 ప్రామాణిక ఆపరేషన్ విధానంపై మరింత దిశా నిర్దేశం చేయాలని కమిషనర్ తెలియజేశారు. పీ4 ప్రాముఖ్యత, మార్గదర్శకులు, బంగారు కుటుంబాలతో క్షేత్రస్థాయి సిబ్బందికితో అవగాహన, ప్రామాణిక ఆపరేషన్ విధానానికి ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు.



# వంశధార సాగునీరు సాధించే వరకు విశ్రమించవద్దు



**మందస, సెప్టెంబరు 23(వార్త):** వంశధార సాగునీరు సాధన కమిటీ అవిశ్రాంతంగా తన పోరాటాన్ని కొనసాగిస్తోంది. రాత్రి వేళల్లో గ్రామాల్లో పర్యటించి, వంశధార సాగునీరు సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని, రైతులు సహకరించాలని పర్యటనలో కోరుతున్నారు. మందస, సోంపేట మండలాల్లో పర్యటిస్తున్న కమిటీ నాయకులు వంశధార జలాల సాధనకు రైతులను సమాయత్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా సోంపేట మండలంలోని పాత్రపురం, తురకశాసనాం, మూలపొలం, గొల్లూరు తదితర గ్రామాల రైతులను కలసి, వంశధార సాగునీటి ఆవశ్యకతను వివరించారు. వంశధార జలాలు ఈ ప్రాంతానికి రావాలంటే రైతులంతా ఐక్యంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పంచాయతీ తీర్మానం, పోస్ట్ కార్డు ఉద్యమం, గ్రామ కమిటీలు నిర్మాణం చేయాలని కోరారు. అనివార్య కారణాలతో మంగళవారం జరుగనున్న పర్యటన వాయిదా వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మార్పు మన్మధరావు, ప్రధాన కార్యదర్శి ధర్మార్పు వెంకటరావు, నల్ల హడ్డి, కొర్ల హేమారావుచౌదరి, దుంపల వైకుంఠరావు, కొవ్వూరు దశరధి, ఎ.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తమ్మ తల్లిని దర్శించుకున్న బీజేపీ నేతలు

**కోటబొమ్మాళి, సెప్టెంబరు 23(వార్త):** కోటబొమ్మాళిలో వెలిసి ఉన్న కొత్తమ్మ తల్లి ని జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు బీజేపీ నాయకులుతో కలిసి మంగళవారం కొత్తమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొత్తమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గం బీజేపీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బైరి అప్పారావు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బడే తాతారావు, పి జే వై ఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుపానా రాజకుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు మెట్ట తిరుమలరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు గుణ మీనా కుమార్, టెక్కలి మండల అధ్యక్షులు జర్జన రాంజీ, శ్రీను, గొల్లంగి అసిరినాయుడు, పరమేష్ పాల్గొన్నారు.



# ఏపీటీపీసీ 62వ బోర్డు సమావేశం

**పలాస, సెప్టెంబరు 23(వార్త):** మంగళగిరి ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ అధ్యక్షతన ఏపీటీపీసీ 62వ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఆర్థిక సంవత్సరం 21- 22, 22- 23 బుక్స్ ఆఫ్ అకౌంట్స్ కాగ్ ఆడిట్ నివేదిక ఆమోదించారు. వార్షిక సమావేశంలో ప్రవేశ పెట్టడానికి ఆమోదం తెలిపారు. ఏపీటీపీసీ గిడ్డంగి నీ ప్రస్తుతం ఉన్న కార్పొరేట్ ఆఫీస్ దగ్గరలో మంగళగిరి ఆటోనగర్ కు మార్చడానికి ఆమోదం తెలిపారు. అనంతరం మంగళగిరి ఆటోనగర్‌కు మార్చబడిన గిడ్డంగులను తనిఖీ చేశారు. ఏపీటీపీసీ టాక్స్ ఆడిట్ నామినేషన్ ఆమోదించారు. ఈ సమావేశానికి వైస్ చైర్మన్ ఎండీ శేఖర్‌బాబు, ఆర్థిక శాఖ స్పెషల్ సెక్రటరీ ఆదినారాయణ, జేడీ ఏపీఐఐసీ( ఓఎస్‌డీ) దాసరి శ్రీధర్, జిమ్ ఏపీటీపీసీ హనుమాన్ నాయక్, ఏపీటీపీసీ కంపెనీ సెక్రటరీ కరుణాకర్, ఆడిట్ మేనేజర్ శ్రీరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## తిమడాంలో పశు వైద్య శిబిరం



**జలుమూరు, సెప్టెంబరు 23(వార్త):** తిమడాంలో సోమవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేశారు. వ్యవసాయదారులు పశు పోషణపై శ్రద్ధ వహించాలని, వ్యాధులు సోకకుండా టీకాలు ఇప్పించాలని వైద్యులు సూచించారు. సురవరం పశువైద్య సిబ్బంది ఫెడరిక్ చంద్రశేఖర్, బాలసాయి గ్రామంలోని పశువులకు టీకాలు వేసే కార్యక్రమం చేపట్టారు. రైతులు పాల్గొన్నారు.

# వాసుదేవుని సన్నిధిలో ఆధ్యాత్మికత



**మందస, సెప్టెంబరు 23(వార్త):** శ్రీవాసుదేవుని సన్నిధిలో ఆధ్యాత్మికత చోటు చేసుకుంది. శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీరాజ్యలక్ష్మిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతీ రోజూ సాయంత్రం 6గంటల నుండి 7.30గంటల వరకు సహస్ర కుంకుమార్చన, శ్రీసూక్త హవనం, సహస్ర దీపాలంకరణ సేవ, ఊంజల్ సేవ జరుగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులైన గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. ఆండాళ్లగోష్టి, మహిళలు, భక్తులు ఈ పూజల్లో పాల్గొంటున్నారు. ఈ నెల 24న శ్రీరాజ్యలక్ష్మిదేవి ప్రత్యేక సేవకు దేవరశెట్టి మార్కండేయులు, లక్ష్మి దంపతులు, సుడియా సురేష్ సరిత దంపతులు ఉభయదారులుగా పూజలు చేస్తారని నిర్వాహకులు చెప్పారు. భక్తులు అమ్మవారి పూజల్లో పాల్గొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## విద్యాశాఖ కార్యాలయానికి చేరుకున్న పాఠ్యపుస్తకాలు



**జలుమూరు, సెప్టెంబరు 23(వార్త):** జలుమూరు విద్యాశాఖ కార్యాలయానికి రెండవ విడత పాఠ్యపుస్తకాలు వచ్చాయని ఎంఈఓ 2 ఎం.వి.ఆర్.ఎస్ ప్రసాదరావు తెలిపారు. మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయానికి చేరుకున్నాయని వెల్లడించారు. సుమారు పదివేల పాఠ్యపుస్తకాలకు గాను 7230 పుస్తకాలు వచ్చాయన్నారు.దసరా సెలవులు అనంతరం విద్యార్థులకు వీటిని అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయనతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కృష్ణవేణమ్మకు నివాళులర్పించిన ప్రజా సంఘాలు




**పలాస, సెప్టెంబరు 23(వార్త):** ఏ సమయంలో వెళ్లినా ఆకలి తీర్చే అన్నపూర్ణ మాత, దయామయు రాలు కింతలి కృష్ణవేణమ్మ అని ప్రజాసంఘాల నాయకులు కొనియాడారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కోసంగిపురం వాస్తవ్యురాల కింతల కృష్ణవేణమ్మ సంతాప సభ మంగళవారం ఏర్పాటు చేశారు. తొలుత ప్రజా సంఘాలు వామ పక్షవాదులు, అభ్యుదయవాదులు .. కృష్ణవేణమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె భర్త కింతలి సత్యనారాయణ నాయుడు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను కొనియాడారు. తన కుమారుడు మురళి, బమ్మిడి శ్రీరాములు, చౌదరితేజేశ్వరరావు, పలు ప్రజా సంఘాలతో అనేక ఉద్యమాల్లో పాల్గొన్న అనుభవాన్ని నెమరు వేసుకున్నారు. ఏ సమయంలో ఇంటికి వచ్చినా ప్రతి ఒక్కరికి భోజనం పెట్టి ఆదరించేవారని పలువురు సంఘులు, సంఘ నాయకులు, గ్రామ ప్రజలకు తెలియజేశారు. వ్యవసాయ సంఘం నాయకులు చంద్రయ్య తన గానంతో అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో తెప్పల అజయ్‌కుమార్, గణపతి, బమ్మిడి ఆనందరావు, తమ్మినేని భైరాగి, నీల మోహన్, బమ్మిడి మోహన్‌రావు, తమ్మినేని భాస్కరరావు, కింతలి రామన్న, బొత్స దానయ్య, అల్లుడు కర్రెన్న కుమారులు, కుమార్తెలు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు23(వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యం లో రక్త దానం శిబిరం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం రిమ్స్ మెడికల్ బృందం పాల్గొని 15 యూనిట్ ల రక్తం ను సేకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్రోజెక్టు ఆఫీసర్ పాండవ సంతోషకుమర్, అధ్యాపకులు దుర్యోధన శివకుమార్ సీతమ్మ విద్యార్దులు స్నేహ, గాయత్రి, యువరాజ్, వసంత్, అక్షయ్, భాస్కరరావు, సుజాత, అవినాష్, అమిత్ పాల్గొన్నరు. డాక్టర్ షామిలి, కౌన్సిలర్ తాత రావు, హంగీర్ బెహారా పాల్గొన్నారు.

## శ్రీముఖలింగంలో సామూహిక కుంకుమార్చనలు



**జలుమూరు, సెప్టెంబరు 23(వార్త):** శ్రీముఖలింగం ఆలయంలో కొలువై ఉండ వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మంగళవారం శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ముత్తైదువులతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను చేపట్టామని ఆలయ అర్చక సంఘ అధ్యక్షుడు శేషాద్రి వెంకటాచలం తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో వాసుదేవరావు పేర్కొన్నారు. ఆలయానికి భక్తులు తరలివచ్చారు.




## పిడుగుపడి మహిళ మృతి



**పోలాకి, సెప్టెంబరు 23(వార్త):** పోలాకి మండలం ఉర్జాం గ్రామానికి చెందిన కణితి పద్మావతి (55) మంగళవారం పిడుగుపాటుకు గురై మృతి చెందారు. పొలంలో గాబు తీస్తున్న సమయంలో సమీపంలో పిడుగు పడడంతో మృతి చెందిందని మృతురాలు భర్త కృష్ణారావు తెలిపారు. మృతురాలికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. పద్మావతి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## చెత్త వేసే స్థల పరిశీలన



**పోలాకి, సెప్టెంబరు 23(వార్త):** పోలాకి మేజర్ పంచాయితీలో రోజురోజుకి బీసీ కాలనీ పురవీధుల్లో పేరుకు పోతున్న చెత్తాచెదారాన్ని వేసేందుకు స్థలం నేటికీ నిర్ధారించలేని దుస్థితి కనిపిస్తుంది. ప్రభుత్వ స్థలాలు వందలాది ఎకరాలు ఉన్నప్పటికీ గత నాలుగేళ్లుగా మండల అధికారులు ఎప్పటికప్పుడు స్థలము చూసేందుకు పర్యటన పర్యవేక్షణ పరిశీలన తప్ప ఈ సమస్య తీరటం లేదని సర్పంచ్ మజ్జి రవణమ్మ లక్ష్మీనారాయణ స్థానికులు అంటున్న మాటలు సోమవారం మండల తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రవికుమార్, ఈవోపి ఆర్ డి పద్మావతి, పంచాయతీ సెక్రెటరీ చంద్రరావు, బిజెపి నాయకులు జిల్లా సెక్రెటరీ చింతు పాపారావు, కార్యదర్శి పైల కావ్య, మండల ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ, మండల అధికారులు పల్లి పేటలో స్థలం పరిశీలించారు.

## క్లీనర్ ప్రకాష్‌పై కందిరీగల దాడి

**సారవకోట, సెప్టెంబరు 23(వార్త):** సారవకోటలో బస్సు క్లీనర్ వర్క్ చేస్తున్న కార్మికుడు అల్లంపల్లి ప్రకాష్ పై సోమవారం మధ్యాహ్నం ప్రధానరహదారిపై కందిరీగలు దాడి చేసి తీవ్రంగా గాయపడ్డాడు గాయపడ్డారు. గాయపడిన ఆయనకు వైద్య సిబ్బంది చిన్నారావు సిబ్బంద చికిత్స చేశారు గాయపడిన ప్రకాష్ కు కళింగపట్నం గణేష్ నల్ల సత్యం వెంటనే సారవకోట వైద్య శాలకు తీసుకువెళ్లి చికిత్స చేయించారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546